తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం
19 డిసెంబర్ 2025

పేజీలు : 8



## ఏసీబీకి చిక్కిన సింగరేణి ఆర్ఐ

### ఫామిలీ సర్టిఫికెట్ కు లంచం డిమాండ్



**కారేపల్లి, డిసెంబర్ 18 (జనంసాక్షి) :**
ఫామిలీ సర్టిఫికెట్ ఇవ్వటానికి లంచం డిమాండ్ చేసిన సింగరేణి మండలం ఆర్ఐ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్న ఘటన గురువారం కారేపల్లిలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలానికి చెందిన బాధితుడు ఫామిలి సర్టిఫికెట్ కోసం మీ సేవాలో దరఖాస్తుచేసుకున్నాడు. ఆ దరఖాస్తును జీపీవో ధృవీకరించి రిపోర్టు ఇచ్చారు. దానిని ఆర్ఐ ధృవీకరించి పై అధికారికి పార్వడ్ చేయాల్సి ఉంది. ఆ పనికి రెవిన్యూ ఇన్స్పెక్టర్-2 గా పని చేస్తున్న దౌలూరి శుభకామేశ్వరి దేవి బాధితుడిని రూ.10వేలు డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీ అశ్రయించాడు. ఏసీబీ విచారిస్తున్న సందర్భంగా చెక్ పోస్టు ఎలక్షన్ డ్యూటీలో కూడా బాధితుడిని రూ.10వేలు డిమాండ్ చేసింది.గురువారం బాధితుడు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి ఆర్ఐకు ఫోన్ చేసి నేను కార్యాలయానికి వచ్చానని తెల్పగా ఇంటికి రావాలని ఆర్ఐ చెప్పటంతో బాధితుడు ఆర్ఐ శుభకామేశ్వరి దేవి ఇంటికి వెళ్లి లంచం రూ.10 వేలు ఇస్తుండగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ఆర్ఐ చేతులు కలర్ పరీక్ష చేయగా అది పాజిటీవ్ వచ్చిందని, సైంటిపిక్ ఎవిడెన్స్ క్లియర్‌గా ఉన్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా తాము చేయాల్సిన పనికి సేవా, వస్తు, ధన రూపేనా ప్రతిఫలం అడిగినా ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## హైదరాబాద్ కి పల్లె ఓటర్లు తిరుగు ప్రయాణం

### వలస ఓటర్లతో రద్దీగా ఉన్న దేవరకొండ బస్ స్టాండ్



ఇటీవల జరిగిన తుది విడత స్థానిక ఎన్నికలకు దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన వలస ఓటర్లు స్వగ్రామాల్లో ఓటు వేసేందుకు వచ్చారు. ఈనెల 17న తమ ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు తమ జీవనపోరాటం నిమిత్తం వేళ్ళేందుకు ఆర్టీసీలో తగినన్ని సీట్లు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గురువారం స్థానిక బస్ స్టాండ్ ప్రయాణికులతో కిటకిట లాడుతుంది.
జనంసాక్షి , దేవరకొండ

## 21న నల్లగొండ ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో వైద్య శిబిరం



**చండూరు డిసెంబర్ 18 (జనంసాక్షి)**
నల్లగొండ పట్టణ కేంద్రంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 21న ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు ఎం.వీ.ఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పి. నర్సిరెడ్డి తెలిపారు. నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల, ఎంవీఎన్ ట్రస్ట్ సంయుక్తంగా షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగుల కోసం ఈ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నాయి. ఈ శిబిరానికి హాజరయ్యేవారు రెండు మూడు రోజులకు ముందే తమ పరీక్ష రిపోర్టులను వెంట తీసుకురావాలని సూచించారు.

## భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తాం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య

**భువనగిరి, డిసెంబర్ 18 (జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీ అధినేత్రి గాంధీ సోనియా పై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై అక్రమాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

మిగతా 2లో



## గొర్రెల మందలోకి బొలెరో.. ఒక్కసారిగా విషాదం

**అజాగ్రత్త డ్రైవింగ్‌తో 11 గొర్రెల మృతి - పరారీలో డ్రైవర్**

**హాలియా, డిసెంబర్ 18 జనంసాక్షి:**
గురువారం తెల్లవారుజామున సుమారు 04:30 గంటలకు హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అనుముల శివారు, ఈశ్వర్ నగర్ రైస్ మిల్ సమీపంలోని ఎన్‌హెచ్%-%167పై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తిరుమలగిరి (పీఏ పల్లి మండలం) గ్రామానికి చెందిన బొమ్ము కొండలు గొర్రెల కాపరి ఆయనతో పాటు గ్రామస్తులు వడ్లమాను సాయి, సురేష్‌లతో కలిసి గొర్రెలను మేపుకుంటూ అనుముల నుండి పెద్దగూడెం స్టేజ్ వైపు వెళ్తుండగా, పెద్దవూర వైపు నుండి హాలియా వైపు వస్తున్న బొలెరో వాహనం అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి గొర్రెల మందను ఢీకొట్టిందని సమాచారం.ప్రమాదంలో 11 గొర్రెలు అక్కడికక్కడే చనిపోయాయి. మరో 20 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. అయితే కాపరులు ముగ్గురికి ఎలాంటి గాయాలు కాలేదు. ఢీకొట్టిన బొలెరో వాహనాన్ని ఆపకుండా డ్రైవర్ పరారైనట్లు ఫిర్యాదు చేసారు.ఈ ఘటనపై హాలియా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న వాహనం, డ్రైవర్‌ను గుర్తించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ హాలియా సాయి ప్రశాంత్ తెలిపారు. ప్రమాదాలకు కారణమవుతున్న అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



## చికిత్స పొందుతూ గర్భిణీ మృతి

### గ్రామంలోకి రానీయకుండా గ్రామస్తుల అడ్డు





**గుండాల, డిసెంబరు 18 (జనంసాక్షి)**
ప్రపంచం ఆధునిక రంగంలో దూసుకు పోతుండగా ఏజెన్సీలో మూఢనమ్మకాల మత్తులోనే తేలిపోతున్నారు. చికిత్స పొందుతూ మృతి చెందిన ఓ గర్భిణీ మృతదేహాన్ని గ్రామంలోకి వస్తుండగా గ్రామానికి కీడు అంటే అడ్డుకోడవడంతో ఊరి బయటే దహన కార్యాక్రమాలు నిర్వహించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లింగగూడెం గ్రామానికి చెందిన బొమ్మెర్ల మహెందర్ స్థానిక పీఏసిఎస్లో అటెండర్గా విధులు నిర్వహిస్తూ గుండాలలోనే ఉంటున్నారు. తన భార్య లలిత (రెండవ కాన్పు)కు బుధవారం పురిటినొప్పులు వస్తుండడంతో ఇల్లందు తరలించారు. అక్కడ వైద్యులు ఖమ్మం ఓ ప్రయివేటు ఆసుపత్రికి రిఫర్ చేశారు. కాగా గర్భిణీ అపస్మారక స్థితిలోకి వెల్లగా

# భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తాం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య



పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టి బిజెపి కార్యాలయం ముట్టడికి బయలుదేరే సందర్భంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి ప్రాణ త్యాగాలు చేసి దేశంలో ప్రజా స్వామ్యాన్ని కాపాడుతున్న గాంధీ కుటుంబాన్ని దోషులుగా చిత్రీకరించ దానికి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఈడి, సిబిఐ, ఈసీని అడ్డుపెట్టుకొని ఈదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబ సభ్యులైన సోనియా గాంధీ ని, రాహుల్ గాంధీ ని నేషనల్ హెరాల్డ్ కేసులో ఈరోజు చార్జి షీట్ వేయడాన్ని చాలా దురదృష్టకరం రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీకి బిజెపి కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలంతా సరైన బుద్ధి చెప్తారని గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి దేశం కోసం సర్వ త్యాగాలు చేసి కుటుంబాన్ని ఈరకంగా మీచేతిలోకి రాజ్యాంగాన్ని తీసుకొని మీ చేతిలోకి ఈడి, ఈసి, సిబిఐ ప్రజాస్వామ్య పద్ధతిలో చట్టాలను అమలు చేసే వాళ్లను మీ చేతిలో పెట్టుకొని గాంధీ కుటుంబాన్ని బదలాం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు మీరు చేసే ఒక్క ప్రయత్నం కూడా దేశ ప్రజలను నమ్మరని బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగా గాన్ని అమలు చేయాలి ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించాలినీ శ్రీమతి సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాడుతూ ఉంటే బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా గత పది ఏళ్ల నుండి నేషనల్ హెరాల్డ్ కేసును అడ్డుపెట్టుకొని ఈ విధమైన చర్యలు చేస్తే భారతదేశంలో ఉన్న పౌరు లందరూ వ్యతిరేకిస్తున్నారు. ఈరోజు నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోతూ సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి మతాన్ని అడ్డుపెట్టుకొని కులాన్ని అడ్డుపెట్టుకొని మోడీ గారు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు ఈరోజు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సైనులు చేస్తున్న ధర్నాలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లాలో బిజెపి కార్యాలయం ముట్టడి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, తంగేళ్లపల్లి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, పడిగెల ప్రదీప్, ఈరపాక నరసింహ, దర్గాయి హరిప్రసాద్, పిట్టల బాలరాజ్, శివకుమార్, రాచమల్ల రమేష్, మంచి కంటి కృష్ణమూర్తి, బీస్కుంట్ల సత్యనారాయణ, చిన్నగారి బాలరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కారింగ్ నరసింహని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి..



కనగల్, డిసెంబర్ 18 (జనం సాక్షి): మండలంలోని జి ఎడవెల్లి గ్రామ పంచాయతీ లోని మదనాపురం గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు కారింగ్ నరసింహ తండ్రి కారింగ్ ముత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆయన మృతి చెందిన వార్త ను పార్టీ నాయకు లు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి సమాచారం తెలపగా , వెంటనే నరసింహ ఇంటి వద్దకు వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కనగల్, జి యడవల్లి పిఏసిఎస్ చైర్మన్లు వంగాల సహదేవ రెడ్డి, దొ టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి నర్సిరెడ్డి మాజీ సర్పంచ్ పులకరం మారయ్య తదితరులున్నారు.

# డిసెంబర్ 21న వలిగొండలో జరిగే టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయండి



భువనగిరి, డిసెంబర్ 18 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(TSUTF) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఈనెల 21న సాయి గణేశా ఫంక్షన్ హాల్ భువనగిరి రోడ్ అమరజీవి నల్లబెల్లి బలరాం ప్రాంగణం వలిగొండలో జరుగు జిల్లా కమిటీ విస్తృత సమావేశాల ఆహ్వాన పత్రాలను టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం భువనగిరిలో ఆవిష్కరించడం జరిగింది. ఈ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాదయ్య మెతుకు సైదులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలకు భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ఉపాధ్యాయ పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి , ప్రధాన కార్యదర్శి ఆదిమూల వెంకట్, జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ , రాష్ట్ర కార్యదర్శులు సిహెచ్ రాములు, ఎం రాజశేఖర్ రెడ్డి, జి నాగమణులు ఈ సమావేశంలో పాల్గొంటారని, ఈ జిల్లా కమిటీ విస్తృత సమావేశంలో ప్రభుత్వ విద్యా రంగం– ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను ఈ సమావేశాల్లో తీసుకుంటామని తెలిపారు. జిల్లా కమిటీ విస్తృత సమావేశాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జె. కరుణాకర్,జిల్లా కమిటీ సభ్యులు నాగెల్లి వెంకటేశ్వర్లు, కంచుగట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకుల ధర్నా



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని వేధిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర రావు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రికలో పెట్టిన పెట్టుబడులు గాంధీ కుటుంబాల ఆస్తులమ్మి పెట్టినవే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రికలో పెట్టిన పెట్టుబడులు ప్రభుత్వానివని చెప్పడంలో వాస్తవం లేదని అన్నారు. 1938లో నెహ్రూ స్థాపించిన నేషనల్ హెరాల్డ్ పత్రిక స్వాతంత్రోద్యమంలో కీలకపాత్ర పోషించిందని తెలిపారు. పత్రిక దివాలా తీయడంతో వెలుగులోకి తెచ్చేందుకు 2008లో సోనియాగాంధీ రాహుల్ గాంధీ వాళ్ల ఆస్తులు అమ్మి పెట్టుబడులు పెట్టారని తెలిపారు. ఆ నిధులను కాపాడేందుకు యంగ్ ఇండియా సంస్థను కూడా స్థాపించడం జరిగిందన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం అవి ప్రభుత్వ ఆస్తులంటూ సోనియాగాంధీ, రాహుల్ గాంధీని వేధింపులకు గురిచేస్తుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని పేర్కొన్నారు. పత్రికలో పెట్టిన పెట్టుబడులను చూపి వేధింపులకు గురి చేయడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎండి. అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మార్కెట్ కమిటీ డైరక్టర్ వీరన్న నాయక్, నాయకులు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నాగుల వాసు, బైరు శైలేందర్, వేములకొండ పద్మ, అనంతుల యాదగిరి, జహీర్, చిలుముల సునీల్ రెడ్డి, అన్నమయ్య రాము, ఆలేటి మాణిక్యం, సాయి నేత, నాగునాయక్ ,రాంబాయమ్మ, దివ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా విస్తృత కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా విస్తృత కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గురువారం సంఘ కార్యాలయంలో సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబర్ 21న తుంగతుర్తి మండల శాఖ ఆతిథ్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో బందారు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జిల్లా విస్తృత కమిటీ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాలలో విద్యారంగ సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను చేయనున్నట్లు తెలిపారు. వివిధ అంశాలపై వక్తలు సందేశాన్ని ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య జిల్లా ఉపాధ్యక్షులు కె.అరుణ భారతి,జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు వి.రమేష్,చిలక రమేష్, డి.లాలు,డి.శ్రీనివాసచారి, ఆర్.శ్రీను, పి.ఆనంద్, వీరారెడ్డి,పాపిరెడ్డి, నరేందర్, దయాకర్, రమేష్, సీనయ్య, సైదా, రాఘవులు, శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, శ్రీనివాస్ ,రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల జీపీఎఫ్ అకౌంట్లను అప్ డేట్ చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా పరిషత్ పరిధిలోని ఉద్యోగుల, ఉపాధ్యాయుల అకౌంట్లను వెంటనే అప్ డేట్ చేయాలని ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.గురువారం కలెక్టరేట్ లో ఉద్యోగ,ఉపాధ్యాయుల అకౌంట్ లను అప్ డేట్ చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.అప్పారావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు మాత్రమే అకౌంట్లను అప్డేట్ చేయడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ కుటుంబాల అవసరాల కోసం, పిల్లల చదువులు, వివాహాలు తదితర అవసరాల కోసం లోన్లు పెట్టుకుంటే అకౌంట్లు అప్డేట్ కాని కారణంగా తక్కువ మొత్తంలో రుణాలు వస్తున్నాయని తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరం వరకు అకౌంట్ లను వెంటనే అప్డేట్ చేసి, ఉద్యోగులు తమ జిపిఎఫ్ బ్యాలెన్స్ చూసుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తొగరు రామయ్య, కస్తూరి కిషన్ ప్రసాద్, నరసింహస్వామి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కల్లూరు డిసెంబర్ 18(జనం సాక్షి)** కల్లూరు పట్టణంలో జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని గోపాలకుంటకు చెందిన ఇజ్జగాని మణికంఠ( 18)తన బైక్పై కల్లూరు వైపు నుంచి ఖమ్మం వైపువెళ్తూ ముందున్న బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా ఓ వ్యక్తి బైక్ పై రాంగ్ రూట్లో బైక్ కి అడ్డం రావడంతో సడన్గా ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. ఈ సంఘటనలో మణికంఠ తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



## నూతన సర్పంచులకు మాజీ ఎమ్మెల్యే సన్మానం

**దేవరకొండ, డిసెంబర్ 18(జనంసాక్షి)** ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ప్రతి ప్రజాప్రతినిధి గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని అంకితభావంతో పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన సర్పంచులను ఆయన సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచే బీఆర్ఎస్పై ప్రజలు చూపిన అపారమైన విశ్వాసం ఈ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా ప్రతిబింబించిందని అన్నారు.ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలను నిరాశపరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలే మా బలం ,కార్యకర్తలే మా శక్తి ,బీఆర్ఎస్దే దేవరకొండ,బీఆర్ఎస్దే భవిష్యత్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేరువంచ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డికి అభినందనలు వెలువ





**కల్లూరు డిసెంబర్ 18 (జనంసాక్షి)** కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో ప్రజల ఆశీర్వాదంతో అఖండ విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థి ( కాంగ్రెస్ పార్టీ రెబల్) కీసర నిర్మల మోహన్ రెడ్డిని కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు అభినందించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు ఏఎంసీ చైర్మన్, భాగం నీరజాదేవి, భాగం ప్రభాకర్ చౌదరి పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పేరవంచ గ్రామం చేరుకొని స్థానిక సంస్థల పోరులో సర్పంచ్ గా విజయం సాధించిన కీసర నిర్మల మోహన్ రెడ్డి, కిసర మోహన్ రెడ్డి దంపతులను, ఉప సర్పంచ్ పరిమి కృష్ణవేణి లను కలుసుకొని శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా తమను అభినందించిన నాయకులకు కీసర నిర్మలా మోహన్ రెడ్డి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేరువంచ గ్రామపంచాయతీ ప్రజలు ఆశీర్వదించి తనను ఆదరించి విజయం అందించారని వారి రుణం తీర్చుకునేందుకు నిరంతరం అందుబాటులో అండగా నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పంచాయితీ సమగ్ర అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని కీసర నిర్మల మోహన్ రెడ్డి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన పలువురు వార్డ్ సభ్యులు,, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు .

## ప్రజలకు అందుబాటులో ఉండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**○ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ,సిపిఎం సర్పంచులకు సన్మానం**




**రామన్నపేట, డిసెంబర్ 18 (జనంసాక్షి):** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రచారంజక పాలన చేసి గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. రామన్నపేట మండలంలో సిపిఎం బలపరిచిన మునిపంపుల,దుబ్బాక గ్రామాల సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం, గట్టు నర్సింహా ను స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రలోభాలు మితి మీరి పోతున్న తరుణంలో ప్రజలను ప్రలోభపెట్టకుండా పోరాటలే పెట్టుబడిగా గెలవడం అభినందనీయమని అన్నారు. ప్రజల సమస్యలను అనునిత్యం అధ్యయనం చేసి పరిష్కారం కొరకు చొరవ చూపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు దక్కే విధంగా చూడాలని అర్హులైన వారికి ఇండ్లు, పెన్షన్స్, రేషన్ కార్డులు అందించి గ్రామాలను కమ్యూనిస్టు కోణంలో ఆదర్శంగా నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగిరు కిష్టయ్య, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు బోయని ఆనంద్,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు,మండల కమిటి సభ్యుడు మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ**

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 18 (జనంసాక్షి):** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉంటూ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండమల్లేపల్లి సర్పంచుగా భారీ రికార్డు మెజార్టీతో గెలిచిన పసునూరి యుగేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచుగా అఖండ విజయం సాధించిన కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డిని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ మనస్ఫూర్తిగా అభినందించి స్వీట్లు తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించి అర్చనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా ప్రజలకు కావలసిన అన్ని మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ మేజర్ గ్రామపంచాయతీ అయిన కొండమల్లేపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాల న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చెందేటట్లు చూడాలన్నారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ను నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

## పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కొండూరి సత్తయ్య



**రామన్నపేట, డిసెంబర్ 18 (జనంసాక్షి):** ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ను నివారించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కొండూరి సత్తయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలోని ఇస్కిళ్ల ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. పాఠశాలలో పర్యావరణ పరిరక్షణను బాధ్యతతో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారని సంతృప్తిని వ్యక్తం చేశారు. వాటికి సంబంధించిన పోస్టర్స్ ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ ను నివారించి, పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే పర్యావరణంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించడం ద్వారా, ప్లాస్టిక్ సమర్థవంతంగా నిరోధించవచ్చని అన్నారు. 1984 లో మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో యూనియన్ కార్బైడ్ కర్మాగారం నుండి విడుదలైన విషపూరిత వాయువు వేలాది మంది ప్రాణాలను బలికొందని, చెత్త ను కాల్చడం ఆరోగ్యానికి ప్రమాదకరం మరియు నేరమని, పెరుగుతున్న కాలుష్యం వల్ల ఏర్పడే సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చెత్త వ్యర్థాలు, అమ్మోనియం, కార్బన్ మోనాక్సైడ్ , క్లోరో ఫ్లోరో కార్బన్స్ లాంటి విష వాయువులు వాయు కాలుష్యానికి కారణమవుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు జూట్ బ్యాగ్స్, కాటన్ బ్యాగ్స్ వాడాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సిలివేరు అనిల్ కుమార్ , ఉపాధ్యాయులు పి.నరేందర్ , ఎస్.కృష్ణయ్య , వాలంటీర్ టీచర్స్ ప్రశాంతి, సుల్తానా, మహేశ్వరి, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 18 (జనంసాక్షి):** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కొండమల్లేపల్లి సర్పంచుగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలిచిన నూతన సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి గురువారం ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కొండమల్లేపల్లి మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచుగా ఎన్నికైన పసునూరి యుగేందర్ రెడ్డిని ఎమ్మెల్యే శాలువా కప్పి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రజా ప్రతినిధుల ప్రధాన బాధ్యత అన్నారు. గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ప్రజల ఆశలను వమ్ము చేయకుండా అత్యవసర పనిగా భావించి ప్రజల సమస్యలను గ్రామాల్లో పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల విజేతలకు ఆత్మీయ సన్మానం

## నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



**హాలియా, డిసెంబర్ 18 జనంసాక్షి:** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన కొత్త సర్పంచ్, ఉపసర్పంచ్ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఈ నెల 20న శనివారం హాలియాలో నిర్వహించనున్నట్లు నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ తెలిపారు. కార్యక్రమం ఉదయం 10 గంటలకు హాలియా పట్టణంలోని లక్ష్మీనర్సింహా గార్డెన్ లో ప్రారంభం కానుందని.. ఈ వేడుకకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. సన్మాన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, పార్టీ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు పాల్గొనాలని కోరారు.

# హాలియాలో దోమల దాడి వెంటనే చర్యలు తీసుకోవాలంటూ వినతి



**హాలియా, డిసెంబర్ 18 జనంసాక్షి:** నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలో దోమల పెచ్చరిల్లిన బెడద కారణంగా ప్రజలు వైరల్ జ్వరాలకు గురవుతున్న నేపథ్యంలో, తక్షణం దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం వినతిపత్రాన్ని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు వర్ర వెంకటరెడ్డి మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హాలియా మున్సిపాలిటీ ప్రాంతంలో ఫాగింగ్, దోమల మందు పిచికారీ వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందని, ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా అత్యవసర చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# నాగార్జునసాగర్ యువతకు ఉద్యోగ అవకాశం

## ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టబోయిన అనిల్ కుమార్



**హాలియా, డిసెంబర్ 18 జనంసాక్షి:** నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టబోయిన అనిల్ కుమార్ తెలిపారు. షంషాబాద్ సమీపంలోని నికోమక్ జపాన్ కంపెనీలో 100 ఉద్యోగాల భర్తీకి చర్యలు ప్రారంభమయ్యాయని.. అర్హతగా 10, ఇంటర్, డిగ్రీ డిస్కంటిన్యూ, ఐ టీ ఐ (ఫిట్టర్స్, మెకానికల్) విద్యార్హతలు కలిగి ఉండాలని, వయస్సు 33 సంవత్సరాల్లోపు పురుషులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. జీతం 16,500 నుంచి 20,000 మధ్య ఉండనుందని.. అదనంగా ఈ ఎస్ఐ, పీఎఫ్, ఉచిత భోజనం, రవాణా సౌకర్యం, రోజుకు 8 గంటల డ్యూటీ, రోటేషన్ విధులు ఉంటాయని, దరఖాస్తులకు మొబైల్ నంబర్: 9100096980 ను సంప్రదించాలని కోరారు.

# ప్రజల సేవకే ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలి

## మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 18 (జనంసాక్షి):** ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కొండమల్లేపల్లి గ్రామంలో వివిధ వార్డులలో అత్యధిక మెజారిటీతో గెలిచిన నూతన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్న ఉపసర్పంచ్ కొడిదల పద్మ వెంకటయ్య, ఎలిమినేటి సాయి, ముచర్ల మాధవి కరుణాకర్ గురువారం దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన ప్రజాప్రతినిధులను స్వీట్లు తినిపించి శాలువాలతో వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ప్రజలకు కావలసిన అన్ని మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. వారి వెంట మారయ్య, కామిశెట్టి శ్రీనివాస్, నీలా లక్ష్మయ్య, ఆకుతోట లక్ష్మీనారాయణ, మిర్యాల శ్రీనివాస్, డాక్టర్ యాదయ్య, ఆకుతోట సత్యనారాయణ, బచ్చు వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఉప సర్పంచులు వీరే

**నేరేడుచర్ల (జనంసాక్షి ):** మండలంలో ఉప సర్పంచులు వీరే, ఎల్లారం జాలకంటి రంగారెడ్డి,కల్లూరు ఉప్పెల్లి మహేష్ బాబు, సోమారం అడపు గోపీనాథ్, దాచారం బొల్లెద్దు రాధాకృష్ణ, పత్తేపురం ఆర్. సైదులు,పెంచికల్ దిన్న కందుల లలిత, బూర్గుల తండా మాలోతు జ్యోతి, పులగం బండ తండ బానోతు మంగ,రోల్లవారి గూడెం కొల్లూరి లింగమ్మ, కందులవారిగూడెం పోలిశెట్టి నాగరాజు,మేడారం పెద్ది సైదులు, జానల్ దీన్నే చాద రామకృష్ణారెడ్డి, బక్కయ్య గూడెం కర్నే సరిత, దిర్శించర్ల నన్నెపంగా నరేష్, వైకుంటపురం నాగెళ్ల కృష్ణయ్య, బోదలు దిన్న వంగాల మట్టారెడ్డి,చిల్లేపల్లి బురిగోర్ల సైదులు,లాల్ లక్ష్మీపురం ఉపసర్పంచిగా ఎదురుగట్ల చిన్నదనమ్మ, ముకుందాపురం మండలి నాగయ్య,లు ఎన్నికయ్యారు.

### పెనుబల్లి సర్పంచ్ గా బానోత్ పాప

# భారీ మెజార్టీతో గెలుపు

✧సర్పంచి పోరులో తల్లి కూతుర్లు పోటీ

✧కూతురికి పట్టం కట్టిన గ్రామ ఓటర్లు



**పెనుబల్లి, డిసెంబర్ 18 (జనంసాక్షి)**
పెనుబల్లి మండల కేంద్రమైన పెనుబల్లి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీటీసీ, బి ఆర్ ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు తన అనుచర గణం మద్దతుతో పోటీ చేసిన బానోత్ పాప అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 546 ఓట్ల తిరుగు లేని భారీ మెజార్టీతో గెలుపొందారు, గ్రామపంచాయతీలో 12 వార్డులకు గాను పది వార్డులు బిఆర్ఎస్ పార్టీ గెలుపొందగా, మిగిలిన రెండు వార్డులు అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది, బానోత్ పాప నామినేషన్ వేసిన నాటి నుండి కోటగిరి సుధాకర్ బాబు మద్దతుతో గ్రామపంచాయతీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు, నీతికి నిజాయితీకి మారుపేరుగా నిలబడుతూ, నమ్మకమైన స్థానిక బి ఆర్ఎస్ నాయకులతో, కార్యకర్తలతో, అనుచర గణంతో తిరుగులేని నాయకత్వం వహిస్తూ తనపై నమ్మకం ఉంచిన వారికి తిరుగులేని విజయాన్ని సాధించిపెట్టిన ఘనత నియోజకవర్గంలో సాధించారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**భువనగిరి,డిసెంబర్ 18 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా అన్నారు. జిల్లా కేంద్రం లోని ఎస్ వి హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రిడేషన్ కార్డులు కల్పించాలని,50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం డి. ఫసిఉద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కదిర్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పరవశించిన "బోనకల్"


✧ ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ ✧ ఆకట్టుకున్న అప్పాల ప్రసాద్ ప్రసంగం

**బోనకల్, డిసెంబర్ 18 (జనం సాక్షి):**
మండల కేంద్రమైనటువంటి బోనకల్ గ్రామంలో నవభారత యువ చైతన్య సమితి, బోనకల్ అయ్యప్ప భక్త బృందం, బోనకల్ మాజీ ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తులు పరవశించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ యొక్క అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని సంబూద్రి నారాయణ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా నిర్వహించిన వివిధ కళా నృత్యాలు భజన కార్యక్రమాలు, అగ్నిగుండం అభిషేకాలు తదితర కార్యక్రమాలు బుధవారం సాయంత్రం నుండి అర్ధరాత్రి రెండు గంటల వరకు భక్తులని మంత్రముగ్దుల్ని చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక సమరసత అఖిల భారత కళా ప్రముఖ్ అప్పాల ప్రసాద్ విచ్చేసి తన యొక్క ప్రసంగాన్ని ప్రజలకు వివరించారు.
కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకొని సామాజిక సమరసతను పెంపొందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి శ్రీరామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
అలాగే ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, పలు గ్రామాల నుంచి విచ్చేసిన అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# సంచలన విజయం సాధించిన పల్లా

### ఉప సర్పంచ్ గా జర్నలిస్టు సంఘం నేత



**బోనకల్ , డిసెంబర్ 18 (జనంసాక్షి) :**
ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ఉపసర్పంచ్ గా పల్లా కొండలరావు ఎన్నికయ్యారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మొత్తం నలుగురు జర్నలిస్టులు వార్డు సభ్యులుగా పోటీ చేశారు . తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు చొప్పకట్లపాలెంలో కాంగ్రెస్ కు కంచుకోట అయిన రెండవ వార్డులో తొలిసారిగా ఎన్నికల బరిలో దిగి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసి గ్రామంలో అందరికంటే ఎక్కువగా 31 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వార్డులలో ఈయనదే అత్యధిక మెజారిటీ కావడం, ఓడిపోతుందనుకున్న వార్డు గెలిచి ఉపసర్పంచ్ కావడం మండలంలో సంచలనంగా మారింది.పల్లా గెలుపుకు పల్లెప్రపంచం ఫౌండేషన్ తరపున చేసిన సేవా కార్యక్రమాలు ప్రధాన కారణంగా చెప్పాలి. స్టడీ సర్కిల్స్, జీనియస్, క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక పోటీలు నిర్వహించారు. గ్రామంలో అందరివాడుగా పేరున్న పల్లా కు రాజకీయాలకతీతంగా ముఖ్యంగా యూత్ నుండి అధికంగా ఓట్లు వేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షు నిగా పనిచేసిన సందర్భంగా రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు చేత ప్రశంసలు పొందారు. గ్రామానికి తారు రోడ్డు, బాడువరోడ్డు, చిన్నమండువ రహదారుల నిర్మాణంలోనూ , చెరువుల పునరుద్ధరణలోనూ కొండలరావు విశేషంగా కృషి చేశారు. గ్రామంలో విద్యకు సంబంధించిన ప్రతి అంశంలో ఈయన ముందుండి పని చేస్తారనే పేరుంది. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గ్రామంలో అసంపూర్తిగా మిగిలిన అంబేద్కర్ విగ్రహం నిర్మాణం పూర్తి చేస్తానని, సెంటర్ లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు, లైబ్రరీ ఏర్పాటు, గ్రామం మొత్తం మొక్కలు పెంచడానికి కృషి చేస్తానని జనంసాక్షి తో చెప్పారు.

# వంగవీడులో నైతిక విజయం బిఆర్ఎస్ దే

**మధిర, డిసెంబర్ 18 (జనంసాక్షి):**
వంగవీడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనేక అడ్డదారులు తొక్కిం దని మొదట 3 ఓట్లు తో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిచినప్పటికి అధికారంని అడ్డం పెట్టుకుని బట్టి మెప్పు కోసం అధికారులు 4 ఓట్లు తో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించటాన్ని తీవ్రంగా మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ జు ఖండించారు. గురువారం వంగవీడు గ్రామంలో కార్యకర్తల తో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు.నాగేశ్వర్ రావు నాయకులు చావా.వేణుబాబు గ బొగ్గుల.వీరారెడ్డి మధిర పట్టణం కార్యదర్శి అరిగె శ్రీనివాస రావు వైవి అప్పారావు వంకాయలపాటి నాగేశ్వరరావు ఆళ్ల నాగబాబు దర్శి బత్తుల శ్రీనివాస రావు మురళి తదితరులు పాల్గొన్నారు.అనంతరం మధిర పట్టణంలోని పలు కుటుంబాలను పరామర్శించారు.



# కంప చెట్లతో అధ్వానంగా తయారైన రోడ్డు

### రోడ్డును బాగు చేయాలని రైతుల వినతి..

**మధిర, డిసెంబర్ 18 (జనంసాక్షి):**
దెందుకూరు- ఖమ్మంపాడు కాలవపై ఇరువైపులా ముళ్ళకంపలు, గాబార్ చెట్లతో నిండి రైతులకు రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందని రైతులు వాపోతున్నారు. కనీసం కొన్ని చోట్ల టూ వీలర్ కూడా పోనీ పరిస్థితులు నెలకొన్నాయని, వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతుందని రైతులు తెలిపారు. పంట చేతికొచ్చినా బయటకుఅ పంటను తీసుకురాలేని పరిస్థితి నెలకొందని,అటువైపుగా వెళ్లాలంటే విషపురుగులు భయం నేలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసిన ఆ నీటిని పొలాలకు మళ్ళించే పరిస్థితి లేదని రైతులు తెలిపారుఇప్పటికైనా సంబంధిత అధికారులు కలగజేసుకుని మేజర్ కలవకు రెండు వైపులా కంప చెట్లను గా వారి చెట్లను తొలగించి రైతులకు ఇబ్బంది కలక్కుండా చూడాలని వారు కోరుతున్నారు.



# సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ ని అభినందించిన కేటీఆర్

రామన్నపేట, డిసెంబర్ 18 (జనంసాక్షి):యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచులను, ఉప సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని పల్లివాడ నూతన సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్లలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బిఆర్ఎస్ పట్ల ఆదరణ పెరిగిందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నేటికి అమలు కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



# గెలుపొందిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**రెవిన్యూశాఖమంత్రిపొంగులేటిని కలిసిన నూతనసర్పంచులు**

**సర్పంచులను అభినందించి సత్కరించిన మంత్రి పొంగులేటి,డాక్టర్ మట్టా దయానంద్**

**కల్లూరు డిసెంబర్ 18(జనం సాక్షి)**

కల్లూరు మండలంలో మూడో విడత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా గెలుపొందిన చిన్న కోరుకొండి కాంగ్రెస్ సర్పంచ్ బూదాటి గీతా నారపరెడ్డి, పెద్ద కోరుకొండి గ్రామపంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి(కాంగ్రెస్ రెబల్) గా పోటీ చేసి విజయం సాధించిన దేవరపు నాగమణి పలువురు అనుచరులతో కలిసి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానందులను గురువారం నారాయణపురం లోని మంత్రి స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా సర్పంచులుగా గెలుపొందిన బూదాటి గీత, దేవరపు నాగమణిలను మంత్రి పొంగులేటి, డాక్టర్ మట్టా దయానంద్ అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూదాటి నారపరెడ్డి,దేవవరపు సత్యనారాయణ దేవవరపు అభిలాష్ మర్సకట్ల బాలరాజు గూడూరు వెంకటరెడ్డి మేదర మెట్ల రాము





పలువురు అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులుతదితరులు పాల్గొన్నారు.

# శాంతి దూత ఏసుక్రీస్తు ప్రపంచానికి ఆదర్శం

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా సెమి క్రిస్టమస్ వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి):**

సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని పంచి తన ప్రాణాన్ని సైతం శాంతి కోసం అర్పించిన ఏసుక్రీస్తు మానవాళికి యావత్ మానవాళికి ఆదర్శమని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా టిఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సోదరులతో పాటు యావత్ ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు తన ప్రాణాన్ని తీసినప్పటికీ వారి కి శాంతిని పంచిన శాంతిదూత ఏసు ప్రభువుని అగోరించారు ప్రతి మనిషి ఆదర్శంగా తీసుకొని ఆయన ప్రబోధాలు అనుసరించినట్లయితే ప్రపంచం శాంతి సంతోషాలతో విరాజిల్లుతుందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా వేదిక మీద హర్షధ్వనాల మధ్య సెమీ క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఏసుక్రీస్తు మానవాళికి అందించిన శాంతి ప్రబోధాలను ఆయన పుట్టుక ఆవష్యాకతను, విశేషాలను రెవరెండ్ జి టి కవిరాజ్ తెలియజేసారు. అలాగే హాజరైన ఉద్యోగులనిద్దేశించి మాట్లాడుతూ ఒక చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఏసుక్రీస్తు పుట్టుక నేపథ్యం, ఆయన చంపాలని చూసిన శత్రువులను సైతం ప్రేమించి ప్రపంచానికి అందించిన సందేశం ప్రపంచ దేశాలన్నీ అనుసరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ ఆయన సూక్తులు ఆయన ప్రబోధలు




చిరస్మరనీయమన్నారు. వాటిని అనుసరించి తమ జీవితాలను శాంతి మయం చేసుకోవాల్సిందిగా ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆయన ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్, బూసా చంద్రశేఖర్, తాళ్లూరి శ్రీకాంత్, ఖమ్మం నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకరాచారి, నగర కోశాధికారి కొప్పుల దిలీప్, మాజీ నగర అధ్యక్షులు రమణయాదవ్, హాస్టల్ సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షులు కట్టెకోల రుక్మారావు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజకుమార్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు కె లలిత కుమారి, రాధికా రెడ్డి, విజయ, సుబ్బమ్మ, ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, మధిర యూనిట్ అధ్యక్షులు శ్రీనివాసరావు, బిట్టా ప్రవీణ్ కుమార్, మోహన్, మున్సిపల్ ఉద్యోగుల సంఘం నాయకులు బుర్రి వెంకటేశ్వర్లు, ఉదయ్ కత్తుల రవి సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ గర్భిణీ మృతి

## గ్రామంలోకి రానీయకుండా గ్రామస్తుల అడ్డు

ఆపరేషన్ చేయాలని, లేని యెడల తల్లిప్రాణాలకు ముప్పు ఉంటుందని తెలపగా ఆపరేషన్ చేశారు. అప్పటికే బిడ్డ చనిపోయి ఉందని, రక్తం బ్లీడింగ్ లోపల అయిందని తెలిపారు. గర్భిణీకి వెంటిలెటర్పై ఉంచి చికిత్స అందిస్తుండగా మృతి చెందింది. గుండెపోటు వచ్చి ఉంటుందని వైద్యులు



తెలిపినట్లు పేర్కొన్నారు.మృతదేహాన్ని స్వగ్రామం లింగగూడెంకు తీసుకరాగా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గర్భిణీ శవం గ్రామానికి వస్తే కీడు వస్తుందని అడ్డుకున్నాడు. దీంతో చాలా సేపు వాగ్వాదం జరిగింది. కుటుంబ సభ్యులు చేసేది లేక ఊరి బయట స్మనాన వాటికలో దహనం చేశారు. ఈ రోజుల్లో మూఢనమ్మకాలు ఏమిటని కుటుంబ సభ్యులు వాపోయారు.

# సింగరేణి మండల ఉపసర్పంచ్‌లు

**కారేపల్లి, డిసెంబర్ 18 (జనంసాక్షి) :**

సింగరేణి మండలంలో ఉపసర్పంచ్‌ల ఎన్నికను గురువారం అదికారులు నిర్వహించారు. ఎన్నికల జరిగిన 35 పంచాయతీలకు సంబంధించి ఉపసర్పంచ్‌లు అధికారులు ప్రకటించారు. అప్పాయిగూడెం ఉపసర్పంచ్‌గా ఎట్టి సంధ్యారాణి, భాగ్యనగర్ తండా గుగులోత్ బిక్కులా, బాజుమల్లాయిగూడెం పోతురాజు ఉపేంద్ర, భజ్యాతండా భూక్యా మోహన్‌రావు, చీమలపాడు గుజ్జర్లపూడి స్వాతి, చిన్నమడెంపల్లి ఎజ్జు స్వర్ణలత, దుబ్బతండా భూక్యా బాబి, గాదెపాడు నన్నెబోయిన ఉపేందర్, గంగారంతండా తేజావత్ శైలజా, గేటుకారేపల్లి కందుల శ్రీనివాసరావు, గేటురేలకాయలపల్లి ధర్మసోత్ కోటేష్, గుంపెళ్లగూడెం భూక్యా శంకర్, గుట్టకిందిగుంపు మహమ్మద్ ప్రవీణ్,జైత్రాంతండా పోలెబోయిన నర్సింహరావు, కోమట్లగూడెం జాగటి మౌనిక, కొమ్ముగూడెం పూనెం రమ, మాధారం బానోత్ మంగ, మంగళితండా బానోత్ మల్సూర్, మాణిక్యారం భూక్యా సునిత, మొట్లగూడెం తాటి రామారావు, నానునగర్‌తండా దారావత్ లాలు, పాత కమలాపురం బానోత్ స్వాతి, పాటిమీదిగుంపు తాటి మంజుల, పేరుపల్లి మల్లెల పావని, పోలంపల్లి గుగులోత్ సర్వన్, రావోజితండా పొదెం సావిత్రి, రేగులగూడెం ఆవుల సత్యనారాయణ, రేలకాయలపల్లి జర్పుల కస్నా, సీతారాంపురం మర్సకట్ల నాగేశ్వరరావు, సింగరేణి పెద్దమ్మ భాగ్యలక్ష్మి, సూర్యతండా దారావత్ సునిత, తొడితలగూడెం దొనకొండ సుస్మిత, ఉసిరికాయలపల్లి పొడుగు విజయ, విశ్వనాధపల్లి బమ్మల ధనమ్మ, ఎర్రబోడు కడియాల రమాదేవి లను ఎన్నికైనారు. వీరికి అధికారులు ధృవీకరణ పత్రాలు అందజేశారు.



# యాదాద్రి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి షాక్

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన సర్పంచ్ నాగపురి సువర్ణ కృష్ణ**

**భువనగిరి, డిసెంబర్ 18(జనంసాక్షి)**

భువనగిరి మండలం హన్మాపురం గ్రామ సర్పంచ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరినారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో ఉండాగానే రాష్ట్ర ప్రభుత్వం చేసిన సంక్షేమపథకాలు,అభివృద్ధిపనులు చూసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు చుక్క స్వామి మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి బలం పెరిగింది

## పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన వారికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు చేతుల మీదుగా సన్మానం







భువనగిరి, డిసెంబర్18(జనం సాక్షి)
భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అధ్యక్షతన పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన వారికి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు చేతులమీదుగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు మాట్లాడుతూ జరిగిన పంచాయతీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి బలం పెరిగిందని యాదాద్రి జిల్లాలో నాలుగు సర్పంచులు 20 ఉపసర్పంచులు వెయ్యి వార్డులు గెలిచామని అలాగే రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచులు 10000 మంది వార్డు నెంబర్లతో గ్రామాలలో సత్తా చాటామని ఈరోజు గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా నిధులు సమకూరుస్తూ గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుండాలని గ్రామాల అభివృద్ధి చెందితేనే పట్టణాలు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందుచూపుతో గ్రామాలకు నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మలేశం, పొత్తంశెట్టి రవీందర్, పడల శ్రీనివాస్ , వట్టిపల్లి శ్రీనివాస, జిల్లా ఇన్చార్జ్ శ్రీ వర్ధన్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా అవార్డు అందుకున్న నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి



**భువనగిరి, డిసెంబర్ 18(జనంసాక్షి)**
భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన జక్కరాఘవేందర్ రెడ్డి ని జిల్లా పార్టీ కార్యాలయం దగ్గర స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులను వార్డు మెంబర్లను సన్మానించే కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచుగా బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 18 (జనంసాక్షి):**



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గుమ్మడవల్లి గ్రామంలో మొదటి వార్డు సభ్యుడిగా 76 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఉప సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో మొత్తం 10 వార్డులలో ఏడు వార్డులు కాంగ్రెస్ సభ్యులు, మూడు వార్డులు బిఆర్ఎస్ సభ్యులు గెలిచారు. మెజారిటీ సంఖ్య కాంగ్రెస్ పార్టీకి ఉండడంతో కాంగ్రెస్ పార్టీ బీసి బలమైన నేత బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఉప సర్పంచుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఉప సర్పంచుగా అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నమ్మకంగా నెరవేరుస్తామని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యలే పరిష్కారంగా పనిచేస్తూ ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అదే విధంగా చూస్తానన్నారు. ఉప సర్పంచుగా ఎన్నుకున్న సర్పంచుకు, వార్డు సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యర్థుల దాడి లో వ్యక్తికి తీవ్ర గాయాలు

**నూతనకల్ డిసెంబర్ 17 (జనంసాక్షి)**



ప్రత్యర్థుల దాడి లో వ్యక్తికి తీవ్ర గాయాలు అయినా సంఘటన గురువారం మండల పరిధిలోని సోమ్లా తండాలో చోటుచేసుకుంది స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొందరు ప్రత్యర్థులు దీప శంకర్ నాయక్ సర్పంచ్ గా గెలవడం జీరి?ంచుకోలేక కాంగ్రెస్ కార్యకర్తల పై దాడులు చేస్తూన్నారు, కాంగ్రెస్ కార్యకర్త గుగులోత్ విజయ్ కుమార్ ను హత్య చేసేందుకు వెళ్లాగా విషయం గమనించిన విజయ్ కుమార్ అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించగా కర్రలతో తలపై గట్టిగా మోదడంతో అక్కడే పడిపోయాడు.రాళ్లతో బాదుతుండగా విజయ్ గట్టిగా అరవడంతో పక్కన గల వ్యవసాయ పనులు చేస్తున్న రైతులు చూడడంతో అక్కడి నుండి దుండగులు పారిపోయినట్లు వారు తెలిపారు.గాయాల పాలై పడి ఉన్న విజయ్ కుమార్ ను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.బాధితుడు విజయ్ కుమార్ భార్య గుగులోతు విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.తన కార్యకర్తలను ఓడిపోయిన వ్యక్తులు బెదిరించడంతోపాటు విజయ్ కుమార్ ని హత్య చేయడానికి ప్రయత్నించిన వారిని ప్రోత్సహించిన వారిని చట్టపరంగా శిక్షించాలని తమకు న్యాయం చేయాలని సోమ్లా తండా సర్పంచ్ దీప శంకర్ నాయక్ పోలీసులను కోరారు.



## ఎమ్మెల్యే ను కలిసిన నూతన సర్పంచ్ ఇట్టమోని గీతా మహేష్, ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 18 (జనంసాక్షి):**
మండలంలోని జగత్‌పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఇట్టమోని గీతా మహేష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఉప సర్పంచ్ బొబ్బలి జైపాల్ రెడ్డి, 1వ వార్డు సభ్యులు సరళ కిరణ్ గౌడ్, 2వ వార్డు సభ్యులు ఉడుతల భవాని కోటేశ్వర్ గౌడ్, 3వ వార్డు సభ్యులు ఉడుతల భాస్కర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భరత్ లవ కుమార్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, బొబ్బల జితేందర్ రెడ్డి, కుమార్ యాదవ్, 5వ వార్డు సభ్యులు ఫకీరు యాదిరెడ్డి, 7వ వార్డు సభ్యులు ఫకీరు అక్షయ రాఘవేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ లను సన్మానించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**రామన్నపేట, డిసెంబర్ 18 (జనంసాక్షి):**
రామన్నపేట మండలంలోని నూతనంగా ఎన్నికైన పలు గ్రామాల సర్పంచ్ లను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. మండలంలోని కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి, నీర్నెముల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేష్, పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్ లను తెలుగుదేశం మండల నాయకులు వాళ్ల ఇంటి దగ్గరికి వెళ్లి నూతన సర్పంచులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎండి పజల్ బ్రేగ్, పార్టీ నాయకులు బత్తుల సత్తయ్య, నకిరేకంటి గణేష్ , దండిగల రాములు , పోచబోయిన మల్లేశం, శ్రీశైలం, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

